నేడు డయల్ యువర్ డీఎం

బాలానగర్, జూన్ 12 : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం 13/06/2025 రోజున డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ డి.హరి ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు 9959226151 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు, సలహాలు, సూచనలు తెలియ చేయవచ్చని డీఎం హరి సూచించారు.

పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12: డ్రైనేజీ పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ వియోగనందనగర్‌లో హిందూ శ్మశాన వాటికలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యతను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యపాగ శ్రీనివాస్, కార్యదర్శి అనిల్ కుమార్, రవీందర్, బాలకృష్ణ, రమేశ్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

జగద్గిరిగుట్ట, జూన్ 12: చిన్నారులు, గర్భిణులు అంగన్‌వాడీ సేవలు పొందాలని సిబ్బంది సూచించారు. జగద్గిరిగుట్ట డివిజన్లోని పలు కేంద్రాల్లో గురువారం బడిబాట నిర్వహించారు. శ్రీరామ్‌నగర్, బేకరీగడ్డ కేంద్రాల్లో వినూత్నంగా చిన్నారును అలంకరించి బడిబాట ప్రచారం నిర్వహించారు. అనిత, స్పందన, స్థానికులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 23, వంకాయ 23, బెండకాయ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 25, కాకరకాయ 42, బీరకాయ 35, క్యాబేజి 16, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 40, కాలీఫ్లవర్ 23, దొండ 18, చిక్కుడు 50, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 60, ఆలుగడ్డ 25, కీరా 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 28, కందగడ్డ 45, ఉల్లిపొరక 95, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 9 నుంచి 11, చామగడ్డ 33, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 26, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

జలమండలికి తాగునీటి బిల్లులు చెల్లించొద్దు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, జూన్ 12 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 20వేల లీటర్ల ఉచిత తాగునీరు పథకం అందుబాటులో ఉన్నప్పటికీ జలమండలి అధికారులు ప్రజలకు బిల్లు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేయడం క్షమించరాని నేరం అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉన్నారు. గురువారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్, అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆయన భరత్ నగర్, నాలా రిటైనింగ్ వాల్ పనులు, ఫతేనగర్ ఆర్ఓబీని పరిశీలించారు. అనంతరం ఫతేనగర్ హరిజన బస్తీలోని కమ్యూనిటీహాల్లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కాలనీలు బస్తీలకు చెందిన ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు అందజేశారు. ఆయా వినతి పత్రాలను సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలందరూ తాగునీటి బిల్లులు చెల్లించరాదని స్పష్టం చేశారు. జలమండలి అధికారుల పనితీరు ఏమాత్రం బాగాలేదని ప్రజలకు నోటీసులు వచ్చి బిల్లులు చెల్లించాల్సిందిగా ఒత్తిడి తీసుకొని రావడం మానుకోవాలని లేనిపక్షంలో జలమండలి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఫతేనగర్ ఆర్ఓబి వంతెన నిర్మాణం కోసం నిధులు కేటాయించి బాధితులకు అధికారులు నోటీసులు కూడా అందజేశారని తెలిపారు. రైల్వే అనుమతులు వచ్చిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వం పనులు చేపట్టాల్సి ఉండగా.. ఆ దిశగా ఆలోచన చేయకపోవడంలో ప్రభుత్వ వైఫల్యం చెందిందన్నారు. బాధితులకు టీడీఆర్ అందజేయకుండా నష్టపరిహారాలను అందజేసి ఆర్ఓబీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఫతేనగర్ రైల్వే స్టేషన్ వద్ద ఆర్ఓబీ వంతెన పైకి శిథిలావస్థలోని మెట్ల మార్గం ద్వారా పైకేలుతూ పలువురు గాయాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు చేపట్టి పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశామన్నారు.

కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంఈఓ కిషన్, కార్పొరేటర్ సత్యనారాయణ తదితరులు

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్‌లను ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని, విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. కష్టపడి చదివి గురువులకు తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కిషన్, ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

ఫతేనగర్ డివిజన్లో అత్యధికంగా స్మశాన వాటికలు ఉన్నాయని వాటి అభివృద్ధికి శక్తివంతం లేకుండా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతిపదికన శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫతేనగర్ ఇందిరా గాంధీపురం సమీపంలోని శ్మశాన వాటికలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు. ఏ విధంగా అన్ని ప్రాంతాల్లోని శ్మశాన వాటికల అభివృద్ధికి కార్యరూపం దాల్చేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో పలు ఎస్టీపీలు నిర్మించి మురుగునీటిని శుద్ధిచేసి కార్యక్రమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని సూచించారు. ఎస్ టీపీల ద్వారా నాలాలో నిర్వహించే మురుగునీరు శుద్ధి చేసే బృహత్తర పథకాన్ని మాజీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేపట్టారని గుర్తు చేశారు.

ప్రభాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప ఏవెన్యూ ప్రెసిడెంట్ ప్రభాకర్ తండ్రి స్వర్గస్తులు కావడంతో.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్


లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

దుండిగల్, జూన్ 12:అర్హులైన నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలనీ బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎమ్మెల్యే వివేకానంద్ మంజూరు చేయించిన రూ.4.30లక్షల విలువ చేసే మూడు ఎల్వోసీ పత్రాలను అందజేశారు. గాజులరామారం డివిజన్ ఇందిరా నగర్-బి ప్రాంతానికి చెందిన ఎన్.అర్జున్(24), జీడిమెట్ల డివిజన్ వినాయక్‌నగర్ కాలనీకి చెందిన చిన్నారి పలివన్ అజీజ్(3),దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ వార్డుకు చెందిన తిలక్ జ్యోతి (30) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్య ఖర్చుల నిమిత్తం ఈ మొత్తాన్ని సీఎంసహాయ నిధి నుంచి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య బాగుకై అర్హులైన నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్యాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నదీమ్ రాయ్, ఇబ్రహీం బేగ్, అడ్వకేట్ కమలాకర్, మూసా ఖాన్, బోయిని మహేష్, సంధ్యారెడ్డి, శ్రీదేవి రెడ్డి, యాదగిరి, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్, జూన్ 12 : భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనుల్లో నాణ్యత పాటించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళ్యాణినగర్‌లో డ్రైనేజీ సమస్య తలెత్తడంతో నూతన పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జక్కా శ్రీనివాస్, సిద్ధిరాములు, సందీప్, రిషి యాదవ్, చంద్రశేఖర్, బాలరాజ్, నరేశ్ పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 12: విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కూకట్పల్లి ఏఈ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సాయినగర్, దయార్ గూడా, సంగీతనగర్, సాయిబాబా టెంపుల్ పరిసర ప్రాంతాల్లో..మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శేషాద్రి నగర్, వెంకట్రావు నగర్, టవర్ లైన్ రోడ్డు, భాస్కరా అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు.

చిన్నారుల అదృశ్యం.. చివరకు సుఖాంతం

చిన్నారులతో పోలీసులు

జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చిన్నారుల అదృశ్యం చర్చనీయాంశమైంది. రాజీవ్ గృహకల్ప, భూదేవి హిల్స్ కాలనీలకు చెందిన వేర్వేరు కుటుంబాల ముగ్గురు భరత్, కుశాంత్, కుమార్ అనే చిన్నారులు గురువారం కనిపించకుండాపోయారు. రాత్రైనా రాకపోవడంతో తల్లిదండ్రులు సీఐ నరసింహను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాల సాయంతో చిన్నారుల ఆచూకీ కనుక్కుని బంధువులకు అప్పగించారు. చిరుతిండ్లు కొనుక్కునేందుకు కాలనీకి దూరంగా వెళ్లి తప్పిపోయినట్టు గుర్తించారు. తిరిగి రాలేక వేరే చోట తిరిగారు. చివరకు మూడు గంటల్లోనే ఆచూకీ కనుక్కుని బంధువులకు అప్పగించడంపై స్థానికులు పోలీసులను అభినందించారు.

నిబంధనలు పాటించని స్కూల్ బస్సులు సీజ్

పేట్‌బషీరాబాద్‌లో స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

కుత్బుల్లాపూర్, జూన్ 12: స్కూల్ బస్సులపై మేడ్చల్ ఆర్టీఏ అధికారులు కొరడా ఝుళిపించారు. వేసవి సెలవుల అనంతరం గురువారం పునఃప్రారంభం కావడంతో స్కూల్ బస్సులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉప్పల్, మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయాల పరిధిలో 16 స్కూల్ బస్సులను సీజ్ చేశారు. బస్సులు ఫిట్నెస్ లేనివి కావడంతోపాటు ఫైర్ ఎగ్జిట్‌తో, డ్రైవర్ నైపుణ్యత ఇతర నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై అనుమతించేది లేదని ఆర్టీఏ అధికారులు హెచ్చరించారు. ఆయా స్కూళ్ల యాజమాన్యాలు రవాణాశాఖ నిబంధనలకు విరుద్ధంగా బస్సులో విద్యార్థులను ఎక్కించుకుని వెళితే చట్టరీత్యా చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శిల్పా, త్రివేణి, కిరణ్‌కుమార్‌తోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిట్నెస్ లేని నాలుగు బస్సులు..

కూకట్‌పల్లిలో స్పెషల్ డ్రైవ్‌లో స్కూల్, కాలేజీ బస్సులను తనిఖీ చేస్తున్న ఏంవీఐ శ్రీనుబాబు

కేపీహెచ్‌బీ కాలనీ: ఫిట్‌నెస్ లేని స్కూల్, కాలేజీ బస్సులను సీజ్ చేశామని కూకట్‌పల్లి ఎంవీఐ శ్రీనుబాబు అన్నారు. గురువారం కూకల్‌పల్లిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 4 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఫిట్నెస్‌లేని వాహనాలను నడుపడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మంది విద్యార్థులను తీసుకెళ్తున్న చైతన్య, నారాయణ కళాశాలల బస్సులతోపాటు మరో రెండు బస్సులను సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

పేదలకు అన్యాయం జరిగితే ఊరుకోం..

బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రాయల

బాధితుల తరపున హైడ్రా అధికారులను ప్రశ్నిస్తున్న మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు కార్తిక్ రాయల

మాదాపూర్, జూన్ 12: పేదలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రాయల అన్నారు. మాదాపూర్ సియట్ కాలనీలోని సున్నం చెరువు వద్ద హైడ్రా అధికారులు గురువారం చేసిన సర్వేలో భాగంగా బాధితులు ఆందోళన చేయడంతో వారికి అండగా నిలిచేందుకు మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్ రాయల బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చి అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని చెప్పారు. చిన్నపిల్లలతో కొండంత భారాన్ని మోస్తూ జీవనం సాగిస్తున్న కూలీలపై హైడ్రా అధికారులు ఇబ్బందులు పెట్టడం సరైనది కాదన్నారు. హైడ్రా అధికారులు స్థలాలను ఖాళీ చేయకపోతే రాత్రికి రాత్రే కూలగొడతామని బెదిరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హైడ్రా అధికారుల ప్రతాపం కేవలం నిరుపేద కూలీలపైనేనా, పక్కనే ఉన్న విల్లాలు, అపార్ట్మెంట్‌లు కనిపించడం లేవా? అని మండిపడ్డారు. అన్ని రకాలుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు ఉన్నప్పటికీ సున్నం చెరువు పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలను బెదిరించి ఖాళీ చేయించడం సరికాదన్నారు. హైడ్రా అధికారులు కేవలం సున్నంచెరువుపైనే దృష్టి పెట్టారు తప్పా హైదరాబాద్‌లో ఎన్ని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయో చూడరా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

సున్నం చెరువులో హైడ్రా తప్పుడు సర్వే: బాధితులు

మాదాపూర్, జూన్ 12: నిరుపేద కుటుంబాలు తలదాచుకునేందుకు గుడిసెలను ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పెనుకుంపటిగా మారిన హైడ్రా ఏ సమయంలో ఏ రూపంలో వస్తుందో అర్థంకాక ఇంట్లో చిన్న పిల్లలతో కలిసి క్షణం క్షణం భయాందోళనతో గడుపుతున్నారు. అట్టి వారిపై హైడ్రా బృందం ఎఫ్‌టీఎల్ పరిధిలో భూ కొలతలను నివేదించేందుకు గురువారం మాదాపూర్ సియేట్ కాలనీలోని సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి భూ కొలతలను సర్వే చేసేందుకు వచ్చారు. ఇందులో మొత్తం 21 పాయింట్లను బేస్ చేసుకొని సున్నం చెరువు చుట్టూ సర్వే చేశారు. ఈ నేపథ్యంలో సియేట్ కాలనీకి చెందిన సున్నం చెరువు బాధితులు అధికారులతో మాకు ఎటువంటి ముందస్తు నోటీసులను ఇవ్వకుండానే సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. సున్నం చెరువు మొత్తం 15.5 ఎకరాలు అయితే అధికారులు ఇప్పుడు 32 ఎకరాలు ఉందని, మేము కష్టపడి కొనుగోలు చేసిన స్థలంలో లేని ఏఫ్టీఎల్‌ను సృష్టించి ఖాళీ చేయమంటే ఎలా అని వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు 24 ఎకరాలు అని లెక్కలు వేస్తున్నారు. ఇలా ఇష్టం వచ్చినట్టు ఎవరికి వారే తోచినట్టుగా చెప్పి మమ్ములను ఇబ్బంది పెట్టడం సరైనది కాదని బాధితులు అంటున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు వారిలో వారికే సమన్వయ లేకుండా ఒకరు 32 మరొకరు 24 ఎకరాలు అని చెబుతున్నట్లు బాధితులు వాపోయారు. ఎప్పటిదో సాటిలైట్ మ్యాప్ పెట్టుకొని అది ఇప్పుడు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యం దిశగా సాగితేనే ఉత్తమ ఫలితాలు

మూసాపేట, జూన్ 12: లక్ష్యం దిశగా ప్రతి విద్యార్థి విద్యాభ్యాసం సాగినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ అన్నారు. డివిజన్ పరిధి మూసాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు నోటు, పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ... లక్ష్యంలేని విద్యార్థి జీవితం దుర్భరం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హరీఫ్ ఖాన్, ఉపాధ్యాయులు రాములు, రాజేశ్వరి, సునీత, అనిల్, నాయకులు అబ్బాస్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

అల్లాపూర్, జూన్ 12: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీనగర్‌లో రూ.9లక్షల వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ సబీహా బేగం ఆదేశించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. 450ఎంఎం డయా అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ పనులు పూర్తయితే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సయ్యద్ రియాజ్, రమేశ్, అస్లాం, సలావుద్దీన్, రాంబాబు, మల్లేశ్, కృష్ణ, తాతారావు, షైక్ రఫీ, ముత్యాల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్‌లో రూ.4.51 కోట్లతో అభివృద్ధి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, జూన్ 12: గచ్చిబౌలి డివిజన్ పరిధిలో అంచనా వ్యయం రూ.4.51 కోట్లతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ గురువారం శంకుస్థాపన చేశారు. ఎన్టీఆర్ నగర్, గోపనపల్లి తండాలో రూ.78.50 లక్షలతో సీసీ రోడ్లు, తాజ్‌నగర్, గోపనపల్లి తండాలో రూ.73 లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి తండాలో రూ.90 లక్షలతో సీసీ రోడ్లు, నానక్ రామ్ గుడాలో గల జన చైతన్య కాలనీలో రూ.80లక్షలతో మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు,నానక్ రామ్ గులో గల జన చైతన్య కాలనీ రూ.85లక్షలతో భూగర్భ డ్రైనేజి పైప్‌లైన్ నిర్మాణ పనులకు, ఖజాగుడ కుమ్మరి బస్తీలో రూ.45 భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి, డీఈ విశాలాక్షి, ఏఈ రషీద్, గచ్చిబౌలి డివిజన్ నాయకులు శివసింగ్, రాజు, సుమన్, రమేశ్, రంగస్వామి, రాజు, శ్రీను, యాదయ్య, నర్సింగ్ రావు, అరుణ్ గౌడ్, కృష్ణ, నాగరాజు, వెంకటేశ్, భారతి బై, నిర్మల, గోపాల్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజన్లో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో సహాయక చర్యలను పరిశీలిస్తున్న డీసీ ప్రశాంతి

శేరిలింగంపల్లిలో దంచికొట్టిన వాన

రహదారులు జలమయం.. ఇండ్లల్లోకి చేరిన వరదనీరు

శేరిలింగంపల్లి, జూన్ 12: శేరిలింగంపల్లిలో గురువారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు వరదనీటితో నిండిపోయాయి. ప్రధానంగా శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో భారీగా వరద నీరు చేరింది. బ్రిడ్జికి ఇరువైపులా వరదనీరు ముంచెత్తడంతో పూర్తిగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పాపిరెడ్డి కాలనీ రాకపోకలు సైతం నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లింగంపల్లి తారానగర్ పాపిరెడ్డి కాలనీ ప్రాంతాల ప్రజలతోపాటు పరిసర ప్రాంతాల వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఫలితంగా ట్రాఫిక్ జామ్ నెలకొన్నది. దీంతోపాటు లింగంపల్లి మెహదీపట్నం ప్రధాన రహదారిపై పెద్దఎత్తున వరద నీరు చేరింది. డోయాన్స్ కాలనీ సమీపంలో పెట్రోల్ బంకు, ప్రధాన రహదారిపై మోకాళ్ల లోతు వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. లింగంపల్లి వైపు నుంచి గచ్చిబౌలి మాదాపూర్ ఐటీ కారిడార్‌లకు వెళ్లే ఐటీ ఉద్యోగులు, వాహనదారులను హైడ్రా అధికారులు ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లించారు. కాసేపటికి శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టారు జోనల్ కమిషనర్ హేమంత్ బొడ్కరే స్థానికంగా పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

చందానగర్ ప్రధాన రహదారిలోని సెల్లార్‌లోకి చేరిన వరద నీరు

చందానగర్లో సెల్లార్లు, ఇండ్లలోకి చేరిన వరద

కొండాపూర్, జూన్ 12 : భారీ వర్షానికి చందానగర్ ప్రధాన రహదారిలోని సెల్లార్లు నీటమునగగా, వేముకుంటలోని పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ, వరద నీరు వెళ్లేందుకు కాలువలు లేకే ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభానికే పరిస్థితులు ఇలా ఉంటే.. ముమ్ముందు ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా సరైన జాగ్రత్త చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా ఉంటాయంటో కోరుతున్న